ప్రజలకు చేరువగా పాలన

- సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం సాకారం
- మంచినీళ్లపేటలో సచివాలయం ప్రారంభోత్సవంలో మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు:

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల ఏర్పాటుతో పౌర సేవలను ప్రజలకు చేరువ చేశారని రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజు అన్నారు. శుక్రవారం వజ్రపుకొత్తూరు మండ లం మంచినీళ్లపేటలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వంక సత్యరాజు లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో సచివాలయ ఉద్యోగా లు, నూతన భవనాలు పంచాయతీరాజ్ వ్యవస్థకే వన్నె తెచ్చాయని చెప్పారు. మంచినీళ్లపేటకు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మంజూరు కాగా దానిని రూ.320 కోట్లతో ఫిషింగ్ హార్బర్‌గా మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు తెచ్చామని చెప్పారు. పనులు చేపట్టేందుకు ఇప్పటికే రూ.85 కోట్లు విడుదలైనట్లు వివరించారు. పనులు కూడా చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు తీర ప్రాంతంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ నెల 15న పలాసలో జరగనున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రూ.50 కోట్లతో నిర్మించిన కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, రూ.700 కోట్లతో పూర్తి చేసిన శుద్ధజల పథకం ప్రారంభిస్తారని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్యనాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశవరావు, వైస్ ఎంపీపీ వంక రాజు, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న బాలరాజు, చింత హేమారావు, ఇరోతు హేమంత్‌రాజు, టి.సుశీల, చింత రాజు, కొల్లి భాస్కరరావు, గ్రామపెద్దలు వంక లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, నాయకులు

మౌలిక సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం

కవిటి: మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సహలాలపుట్టుగలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన నిధుల నుంచి రూ.2.50 లక్షలు వెచ్చించి నిర్మించిన సామాజిక భవనాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, నర్తు నరేంద్రయాదవ్, పి.సంతోష్, బద్రి ప్రకాష్, రవిప్రధాన్, బడ్డాయి మురళీ తదితరులు పాల్గొన్నారు.



సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

పకడ్బందీగా సీఎం పర్యటన ఏర్పాట్లు

కంచిలి/కవిటి: మకరాంపురంలో ఉద్దానం ప్రాజెక్టు పంప్‌హౌస్, నీళ్ల ట్యాంకు ప్రారంభోత్సవానికి రానున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని డీఎల్‌పీఓ ఐ.వి.రమణ సిబ్బందిని ఆదేశించారు. కంచిలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సచివాలయ సిబ్బందితో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఓటు హక్కు, పారిశుధ్యం, పంచాయతీ పన్నులు తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో సూపరింటెండెంట్ కుమార్ పట్నాయక్, సీనియర్ అసిస్టెంట్ ఇందుకుమార్ పండా తదితరులు పాల్గొన్నారు. అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలని డీఎల్‌పీఓ ఇప్పిలి వెంకటరమణ అన్నారు. శుక్రవారం కవిటి మండలంలో బీఎల్‌ఓలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పి.రామచంద్రరావు, ఈఓపీఆర్డీ శివాజీపాణిగ్రాహి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీఓ ఐ.వి.రమణ

దేవాలయ ప్రాంగణాల్లో అన్యమత ప్రచారం వద్దు

మందస: హిందూ దేవాలయాల పరిధిలో అన్యమత ప్రచారాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్, సమరసత సేవాఫౌండేషన్, హిందూ ధర్మసమితి, మందస వైశ్యసంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్, పోలీసులకు వినతిపత్రాలు అందజేశారు. 43 దేవాలయాలు కలిగిన ఆధ్యాత్మిక క్షేత్రంగా మందసకు గుర్తింపు ఉందని, పవిత్ర కార్తీకమాసంలో అన్యమతస్తులు చేస్తున్న ప్రచార ప్రయత్నాలను అరికట్టాలని విన్నవించారు. చర్చిలు ఉన్న చోట సమావేశాలు పెడితే అభ్యంతరం లేదన్నారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు, ప్రతినిధులు టంక సూరప్ప, టి.యశ్వంత్, ఇప్పిలి వెంకటేశ్వరరావు, కిల్లంశెట్టి నరేష్, చల్లా చంద్రమౌళి, రావాడ రాజశేఖర్, కె.సీతారాం, బెస్త కామేశ్వరరావు, జగన్నాథ్‌బెహరా, హనుమంత్‌రెడ్డి, కె.భవన్నారాయణరెడ్డి, బృందావనం, నిర్మల్‌పాణిగ్రాహి పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

‘మహిళాశక్తి’ ఆటోలతో జీవనోపాధి

వజ్రపుకొత్తూరు: స్వయంశక్తి సంఘాల్లోన్ని ఎస్సీ, ఎస్టీ పేద మహిళల జీవనోపాధికి ‘మహిళాశక్తి’ ఆటోలు తోడ్పాటునందిస్తాయని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పూండి- గోవిందపురంలో నిరుపేద ఎస్టీ మహిళ గొర్లె ఊర్మిళకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) పరిధిలోని ‘ఉన్నతి’ పథకంలో భాగంగా మహిళాశక్తి ఆటో అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు పాలిన ఉమామహేశ్వరరావు ఆటో ప్రారంభించారు. మహిళా సాధికారతే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కె.జాంబవతి, ఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, సీసీ ఉష, ఎస్ఎస్‌జీ అధ్యక్షులు సరోజిని, వీఓఏలు కె.నిర్మల, జె.వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మహిళాశక్తి ఆటోను ప్రారంభిస్తున్న ఉమామహేశ్వరరావు

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు

సోంపేట: ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. సోంపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహామండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి మాట్లాడుతూ 80 కిలోల ధాన్యానికి ఈ ఏడాది కనీస మద్దతు ధర రూ.1748 నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు గురాల శ్రీను, రేగు ప్రేమ, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, ఎంపీడీఓ బి.వెంకటరమణ, సీఎస్‌డీటీ పూడి కూర్మారావు, ఇరిగేషన్ ఏఈ సూర్యప్రకాష్, పశువైద్యాధికారి శిరీష, సీఈఓ నారాయణరావు, రాజేష్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

కంచిలి: మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఏర్పడిన తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతుల సంక్షేమంపై యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. కంచిలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై చర్చించారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి బి.ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి సూచించారు. శుక్రవారం నందిగాం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఖరీఫ్‌లో నష్ట పోయిన రైతుల వివరాలు సేకరించి న్యాయం చేయాలని కోరారు. సలహా మండలి అధ్యక్షుడు నందిగాం శ్యామసుందరరావు అధ్యక్షతన, ఏఓ శ్రీకాంత్‌వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీడీఓ శివప్రసాద్, చిన్ని జోగారావు తదితరులు పాల్గొన్నారు.



సోంపేట: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్



నందిగాం: సమావేశంలో సూచనలిస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి



కంచిలి: మాట్లాడుతున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి

సంక్షిప్తంగా..

రాష్ట్రస్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలకు పలాస క్రీడాకారులు

కాశీబుగ్గ: తిరుపతిలో శని, ఆదివారాల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి స్పీడ్ స్కేటింగ్ పోటీలకు పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన బి.వైశాలి, ఎం.అర్జున్, డి.కౌశిక్, బి.హర్షవర్ధన్, కె.సుమంత్, పి.విష్ణువర్ధన్, డి.హరిచందం, ఏ.తులసీరాం ఎంపికయ్యారని స్కేటింగ్ సంఘ కార్యదర్శి మజ్జి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి కోచ్‌గా చంద్రావతి వ్యవహరిస్తున్నారని చెప్పారు. వీరంతా శుక్రవారం తిరుపతి పయనమయ్యారు.

ఆడుదాం ఆంధ్రాపై అవగాహన

ఇచ్ఛాపురం: రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి పెద్దపీట వేసిందని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్-1 ఉలాల భారతిదివ్య అన్నారు. ముత్యాలమ్మపేట పరిధిలోని 16, 17 వార్డు సచివాలయం వద్ద శుక్రవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం క్రీడా సామగ్రి కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెప్మా అధికారి జానకిరావు, హౌసింగ్ ఏఈ ప్రసాదరావు, ఎంఎల్‌ఓ సందీప్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

కంచిలి: ఈ నెల 10 నుంచి 12 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.లావణ్య, కె.తులసి, ఎస్.మణికంఠ, ఐ.బి.గోవిందరావు ఎంపికైనట్లు పీడీ ఎం.రోజారమణి తెలిపారు. వీరిని ఇన్‌చార్జి హెచ్‌ఎం లీలావతి, ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

తాగునీటికి అధిక ప్రాధాన్యత

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తాగునీటికి అధిక ప్రాధాన్యమిచ్చినట్లు సర్పంచ్ పిట్ట రుక్మిణీ అన్నారు. శుక్రవారం ధర్మపురం పంచాయతీలో లక్షన్నర రూపాయలతో రెండు చోట్ల మోటారు బోర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్ట బాలరాజు, పిట్ట విశ్వనాథం పాల్గొన్నారు.

రోడ్డు పనులు పునఃప్రారంభం

వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి-పెదబాడాం ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి గుళ్లలపాడు మీదుగా శారదపురం బస్టాండ్ వరకు రూ. 97.14 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు పను లు శుక్రవారం పునఃప్రారంభం అయ్యాయి. పనులను సచివాలయ కన్వీనర్ బగాది శ్రీకాంత్, బూత్ కన్వీనర్ బగాతి గణేష్, పార్టీ నాయకులు శుక్రవారం పరిశీలించారు.

టీడీపీ తప్పుడు ప్రచారం నమ్మవద్దు

నందిగాం: వర్షాభావ పరిస్థితుల్లో మండలంలో పంటలు కోల్పోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని రాష్ట్ర కళింగ కార్పొరేషన చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. శుక్రవారం నందిగాంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో జరిగిన పంట నష్టం వివరాలను కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశామని చెప్పారు. అయితే కొందరు టీడీపీ నాయకులు ఉనికి కాపాడుకునేందుకు గ్రామాల్లో తప్పుడు ప్రచారం చేస్తూ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని, వాటిని నమ్మవద్దని కోరారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా అమ్ముకోవచ్చన్నారు. సమావేశంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, సర్లాన బైరాగి, తమిరె దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పేరాడ తిలక్

సమగ్రంగా కులగణన

వజ్రపుకొత్తూరు: కులగణన సర్వే సమగ్రంగా చేపట్టాలని ఎంపీడీఓ సీహెచ్.ఈశ్వరమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్‌లతో సర్వేపై సమావేశం నిర్వహించారు. ఉప తహసీల్దార్ వాయిలపల్లి గిరిరాజ్, ఈఓపీఆర్డీ డిక్కల తిరుమలరావు, త్రినాద్ రెడ్డి పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : కులగణన నిర్ణయంతో అన్ని కులాలకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో కులగణనపై శిక్షణ నిర్వహించారు. ఎంపీడీవో ప్రేమలీల, తహసీల్దార్ చలమయ్య పాల్గొన్నారు.

సోంపేట: కులగణన బాధ్యతగా చేపట్టాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో కులసంఘాల ముఖ్యనాయకులతో ఎంపీడీఓ బి.వెంకటరమణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈఓపీఆర్‌డీ వెంకట్రావు, వైస్ ఎంపీపీలు గురాల శ్రీను, రేగు ప్రేమ, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి పాల్గొన్నారు.

యువతే దేశానికి దిక్సూచి

టెక్కలి: యువత దేశానికి దిక్సూచీగా మారాలని రామకృష్ణ మిషన్‌కు చెందిన అనుపమానందాజీ మహారాజ్, శితికంఠ నందాజీ, సేవ్యానందాజీ, యదునాథానందాజీ, పరిజ్ఞేయానందాజీలు అన్నారు. టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రామకృష్ణ మిషన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న భక్త సమ్మేళనంలో భాగంగా శుక్రవారం యువజనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సామాజిక దృక్పథంలో ముందుకు సాగాలన్నారు. సమాజానికి ఉపయోగపడేలా పనిచేయాలన్నారు.



యువజనోత్సవంలో మాట్లాడుతున్న స్వామీజీలు

నేటి నుంచి జోనల్‌స్థాయి క్రీడా పోటీలు

కంచిలి: మఠం సరియాపల్లిలో ఏపీ మోడల్ స్కూల్ మైదానంలో ‘76వ స్పోర్ట్స్‌మీట్’ ఒకటో జోన్ స్థాయి అంతర పాఠశాలల క్రీడాపోటీలను ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్.శివప్రసాద్ శుక్రవారం తెలిపారు. 9న బాలురకు కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, 10న ఖోఖో, టెన్నికాయిట్, బాల్‌బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, 11న బాలికలకు ఖోఖో, టెన్నికాయిట్, అథ్లెటిక్స్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

క్లుప్తంగా

కల్యాణ మండపం ప్రారంభం



ఆలయ ప్రాంగణంలో కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న దాతలు

టెక్కలి: మండపంలోని సీతాపురంలో ప్రసన్న సీతారామాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో అదే గ్రామానికి చెందిన బెండి సూర్యనారాయణ, సన్యాసమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు రూ.12 లక్షలతో నిర్మించిన కల్యాణ మండపాన్ని శుక్రవారం ప్రారంభించారు. డాక్టర్ బెండి ఆనందరావు, రమాబాయి, బెండి దివాకర్ ఇందుమతి, గీత తదితర కుటుంబసభ్యులు సొంత విరాళాలతో ఈ కల్యాణ మండపాన్ని నిర్మించారు. సర్పంచ్ టి.మల్లమ్మ, గ్రామపెద్దలు బెండి అప్పలసూరి, బెండి కర్మవీరుడు, బెండి సుధాకర్, బెండి నరసింగరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. బెండి శ్రీను, చింతా డ పార్వతీశం, జోగారావు, సంజీవి పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సోంపేట: మండలంలోని బుసాబద్ర 33/11 కె.వి.విద్యుత్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ జి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. సుంకిడి, బసాబద్ర, మాకన్నపురం, ఎం.జీపురం పంచాయతీల పరిధిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పేర్కొన్నారు.

మత్స్యకారుడి కుటుంబానికి సాయం



పొట్టమ్మకు సాయం అందజేస్తున్న వలస మత్స్యకారులు

సోంపేట: మండలంలోని ఇస్కలపాలెం గ్రామానికి చెందిన కోనేరు లోకేష్ చెన్నైలో అనుమానాస్పద స్థితిలో ఇటీవల మృతి చెందాడు. అతని కుటుంబాన్ని ఆదుకునేందుకు వలస మత్స్యకారుల సంఘం ప్రతినిధులు రూ.2 లక్షల 45 వేలు సమకూర్చి శుక్రవారం ఇస్కలపాలెంలోని లోకేష్ భార్య పొట్టమ్మకు అందజేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలస వెళ్లి మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు వలస మత్స్యకారుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం



సత్యకు సాయం అందజేస్తున్న సంఘ ప్రతినిధులు

సోంపేట: గొనకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని లావేటి సత్య ఇటీవల బెంచీపై నుంచి జారిపడి గాయపడింది. వైద్య అవసరాల నిమిత్తం మాకన్నపురం గ్రామానికి చెందిన ఎం.ఎస్.ఎఫ్ సంఘ సభ్యులు రూ.8500 ఆర్థిక సాయాన్ని శుక్రవారం విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.


బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సీతమ్మ



బాధ్యతలు చేపడుతున్న బద్రి సీతమ్మ

కాశీబుగ్గ: రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన బద్రి సీతమ్మ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వై.నూకాలమ్మ నియామక పత్రం అందించారు.

ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి



పథకాల బుక్‌లెట్ అందిస్తున్న దువ్వాడ వాణి

కోటబొమ్మాళి: ప్రతి కుటుంబబం అభివృద్ధి చెందాలన్న ఆకాంక్షతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలను అమలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళి-2వ సచివాలయం పరిధిలో మెయిన్ రోడ్డు గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, మండల కన్వీనర్ నూక సత్యరాజ్, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, రాంపాత్రుని శివారెడ్డి, సుంకరి జనార్దనరావు, రెడ్డి లక్ష్మణ, బొడ్డు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు

అర్హతే ప్రామాణికంగా పథకాలు వర్తింపజేస్తున్నట్లు వక్తలు పేర్కొన్నారు. సచివాలయాల పరిధిలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. - సాక్షి నెట్‌వర్క్



సోంపేట: పాత్రకొండలో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు



కంచిలి: పెద్దశ్రీరాంపురం పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



నందిగాం: పెద్దబాణాపురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు ఫల్గుణరావు, జేసీఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం



టెక్కలి: బూరగాంలో మాట్లాడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి. పక్కనే సర్పంచ్ సంజీవరావు, ఎంపీటీసీ జయలక్ష్మి, మండల కన్వీనర్ హరి, జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్



కవిటి: కుసుంపురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



కోటబొమ్మాళి: నీలంపేటలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు



మందస: కొంకడాపుట్టిలో లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు



కోటబొమ్మాళి: నీలంపేటలో మాట్లాడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

రహదారిపై తెగిపడిన విద్యుత్ తీగలు

కాశీబుగ్గ: పలాస కేటీ రోడ్డులో శుక్రవారం విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఓ ప్రైవేటు బస్సు పరిమితికి మించిన ఎత్తు లగేజి వేసుకుని రావడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. రోడ్డుపై విద్యుత్ తీగలు పడటంతో అరగంట సేపు రాకపోకలు నిలిచిపోయాయి.

• దివ్యాంగ విద్యార్థులకు ప్రోత్సాహం



కంచిలిలో దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు



ఇచ్ఛాపురం: ప్రత్యేక అవసరాల చిన్నారికి ట్యాబ్ అందజేస్తున్న ఎంఈఓ కె.అప్పారావు



నందిగాం: విభిన్న ప్రతిభావంతులకు వినికిడి యంత్రాలు, ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీరామ్మూర్తి

కంచిలి/ఇచ్ఛాపురం/నందిగాం: దివ్యాంగ విద్యార్థుల బోధనపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఎంఈఓలు సూచించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు డిజిటల్ విద్యా బోధనలో భాగంగా శుక్రవారం ట్యాబ్‌లు అందజేశారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. భవిత కేంద్రాలు, పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.